


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,22 జులై 2025
8 పేజీలు


## అభివృద్ధి విషయంలో రాజీ లేదు - అవినీతిని క్షమించేది లేదు

- జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా
- మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంత్రి సుభాష్ - పలువురు జర్నలిస్టులకు సత్కారం



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్:**జర్నలిస్టుల సంక్షేమానికి, వారి ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తానని, వారికి ప్రభుత్వ పరంగా రావాల్సిన రాయితీలు అందేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు.జర్నలిస్టులతో మీట్ ది ప్రెస్ కార్యక్రమం నిర్వహించిన మంత్రి సుభాష్ జర్నలిస్టులతో పలుఅంశాలు,సమస్యలపై చర్చించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలుతో పాటు, నియోజకవర్గం అభివృద్ధికి అవసరమైన చర్యలుపై అడిగి తెలుసుకున్నారు. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా మీడియా తమ వంతు పాత్ర పోషిస్తుందని అన్నారు. జర్నలిస్టులు సమాజ హితం కోసం చేస్తున్న కలం సేవలకు తన ప్రోత్సహం ఎప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు. రామచంద్రపురం నియోజవర్గంలో ఎన్నడూ లేని విధంగా పలు సేవా కార్యక్రమాలు అందిస్తూ కష్టాలలో ఉన్న వారిని ఆదుకుంటూ విద్యా, వైద్యం, ఉపాధి కల్పిస్తూ తనదైన శైలిలో నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్న రాష్ట్ర మంత్రి సుభాష్ ప్రభుత్వ, సామాజిక సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా జర్నలిస్టులు ప్రస్తుతించారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటూ తనకంటూ రాష్ట్రంలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు.
ఈ సందర్భంగా కొన్ని ప్రశ్నలకు మంత్రి సుభాష్ సమాధానమిస్తూ అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని, అలాగే అవినీతి చేసే అధికారులను ఉపేక్షించబమన్నారు. టీటీడీ కల్యాణ మండపం నిర్మాణం, జొన్నాడ టు యానం పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి, ఏటిగట్లు పటిష్టత, ఏరియా ఆసుపత్రి సిటీ స్కాన్ విషయంలో వచ్చే ఆరోపణలు,వృద్ధులకు ఆశ్రమం,హృదయ సంబంధ రోగులకోసం ఒక ప్రత్యేక ఆసుపత్రి నిర్మాణం, రోడ్డు బ్రిడ్జిల నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు.అలాగే ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ భారంగా జీవనం సాగిస్తున్న జర్నలిస్టుల సమస్యలను

- తరువాయి 2లో..

పదవులు అలంకరించడం అలంకార ప్రయానికి కాదు

## అభివృద్ధి చేసి చూపించాలి



: తోట నరసింహం
-అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ నేను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తోట నరసింహం విలేకరుల సమావేశంలో మాట్లాడిన అంశాలపై వివరణ ఇచ్చారు. ముఖ్యంగా తను చేసిన ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీ, పార్లమెంట్ ఫ్లోర్ లీడర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అంటూ సంబోధించుకుంటున్నాడు తప్ప వాటి వల్ల ఈ ప్రాంతానికి ఏ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారో తెలియజేయాలని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ముఖ్యంగా 2014 ఎన్నికల్లో వైయస్సార్సీపి తరఫున గెలిచి తెలుగుదేశం పార్టీలో నియోజకవర్గ అభివృద్ధి కోసం మారడం జరిగిందని అప్పుడునాతో పోటే ఎంపీగా తెలుగుదేశం పార్టీలో నరసింహం కొనసాగుతున్నారని ఎంపీగా నాకు ఏమాత్రం సహకారం అందివ్వలేదని జగ్గంపేట నియోజకవర్గం 350 కోట్ల రూపాయలతో మల్లవరం ఎత్తిపోతల పథకం,రింగ్‌రోడ్డు, సామర్లకోట గోకవరం రోడ్డు, కిర్లంపూడి సామర్లకోట రోడ్డు ఈమూడు రోడ్లు పూర్తి చేస్తే ప్రజలకు రవాణాసౌకర్యం మెరుగుపడుతుందని కానీ అప్పటి ఎంపీగా ఉన్న తోట నరసింహం రాజుపాలెం రామవరం రోడ్డు అడిగాడు గాని దానిపై దృష్టి పెట్టక బాధ్యత లేక ఎక్కడికి పోయిందో తెలియదని

- తరువాయి 2లో..

## ఆర్మీ ర్యాలీకి శ్రీ అగస్త్య రూ.లక్ష విరాళం



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి కాకినాడ హాకీ టోర్నమెంట్‌కు తన వంతు రూ.లక్ష విరాళాన్ని శ్రీ అగస్త్య ఎడ్యుకేషనల్ సొసైటీ తరపున అందజేశారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ షణ్మోహన్‌కు సొసైటీ డైరెక్టర్ దొడ్డిపట్ల నాగేశ్వరరావు (డిఎన్ఆర్) ఈ విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా డిఎన్ఆర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం డైరెక్టర్ డిఎన్ఆర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా తమసొసైటీ తరపున సామాన్య, మధ్య తరగతి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడంతో పాటు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు. తమ కళాశాల ప్రారంభించిన మొదటి

- తరువాయి 2లో..

## సుపరి పాలనతో కూటమి ప్రభుత్వం సూపర్ పాలన

- అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు : ఎమ్మెల్యే శిరీషదేవి

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** సుపరిపాలనతో కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి సూపర్ పాలన అందిస్తుందని స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష భాస్కర్ అన్నారు. సోమవారంమండలంలోని జడ్డంగి గ్రామంలో సుపరిపాలనలో తులి అడుగు కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి సీఎం చంద్రబాబు చేసిన అభివృద్ధి సంక్షేమం కూటమి పార్టీల శ్రేణులతో కలిసి ప్రజలకు వివరించారు. తొలితమధ్యాహ్నం 3 గంటలకు జడ్డంగీ లోని వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రక్కన నూతనంగా నిర్మించిన ‘ బహుళలి ప్రయోజనసౌకర్య..గోదాం (సొసైటీ వారిచే నిర్మించబడిన గోడౌన్)ప్రారంబించారు, ఫెర్టిలైజర్ అమ్మకాలు ప్రారంబించారు. అనంతరంకూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల పై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడప గడపకూ చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని ప్రజలకు చాటి చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ లోతా లక్ష్మణ రావు, గొల్లపూడి పెద్దిరాజు, గణజాల తాతా





రావ్, ముప్పనకేశవ,వాసంశెట్టిగంగాధర్, కాళ్లకూరి సత్యసుందరరావు, కంతపురెడ్డి వీరబాబు,చెక్కా పండుబాబు, గట్టి మాణిక్యం, చవలా కుమార్ బాబు, ముప్పన మోహన్, రేలంగి శ్రీను, చెక్కా లోవరాజు, షేక్ బాజీ, వెచ్చం వీరబాబు, టేకు

- తరువాయి 2లో..

## దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు

-ఫలించిన ఎమ్మెల్యే కృషి



**కొత్తపేట,మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి రూ.2.28 కోట్లు మంజూరైనట్లు స్థానిక ఎమ్మెల్యే బండారుసత్యానందరావు సోమవారం తెలిపారు. ఆలయాల అభివృద్ధికి కోసం ఎమ్మెల్యే చేసిన కృషి ఫలించింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి గ్రాంట్లు మంజూరయ్యాయి.ఈ మేరకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడినట్లు తెలిపారు.కొత్తపేట మండలం వానపల్లి పళ్లాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధి నిమిత్తం రూ. 28 లక్షలు,రావులపాలెం మండలం గోపాలపురం బాలేశ్వర స్వామి వారి ఆలయానికి రూ.1కోటి 25 లక్షలు, గోపాలపురం వేణుగోపాలస్వామి

- తరువాయి 2లో..

## మంత్రి కందుల దుర్గేష్ చొరవతో నిడదవోలు నియోజకవర్గంలో

# ధూప దీప నైవేద్యం పథకం క్రింద 5 దేవాలయాలు ఎంపిక



పెరవలి,మేజర్‌న్యూస్ : తీపర్రు, నిడదవోలు రూరల్ మండలంలోని కంసాలిపాలెం, సూరాపురం, ఉండ్రాజవరం మండలం సత్యవాడ గ్రామంలో ఎంపిక చేసిన ఒక్కో దేవాలయానికి ప్రతి నెలా రూ.10వేల ఆర్థిక సాయం రూ.7వేలు దేవాలయ అర్చకుడికి, రూ.3 వేలు ధూప, దీప, నైవేద్యాలకు వినియోగించాల్సి ఉంటుందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ప్రభుత్వ సాయంతో నిర్విరామంగా ధూప దీప నైవేద్య కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్న మంత్రి దుర్గేష్ ఆలయాల్లో సేవలు నిర్వహిస్తున్న అర్చకులకు ఆర్థిక స్వావలంబన చేకూరుతుందన్న మంత్రి దుర్గేష్ త్వరలోనే మరిన్ని ఆలయాలు ఎంపికకు కృషి చేస్తానని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, దేవదాయ, ధర్మదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి దుర్గేష్. నిడదవోలు నియోజకవర్గంలో తక్కువ ఆదాయంతో నడుస్తున్న 5 దేవాలయాలు ధూపదీప నైవేద్యం పథకం క్రింద ఎంపికయ్యాయి. ఈ విషయాన్ని మంత్రి కందుల దుర్గేష్ జూలై 21వ తేదీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా నిడదవోలు రూరల్ మండలం కంసాలిపాలెం లోని శ్రీ అలివేలు మంగ, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం,సూరాపురం గ్రామంలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయం, పెరవలి మండలంలో తీపర్రు గ్రామంలోని శ్రీ చింతాలమ్మ అమ్మవారి దేవాలయం మరియు శ్రీ భ్రమరాంభ మల్లిఖార్జున స్వామివార్ల దేవస్థానం, ఉండ్రాజవరం మండలం సత్యవాడ గ్రామంలోని శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ధూప, దీప, నైవేద్యాలు నిర్వహణకు ప్రభుత్వం తరపున ప్రతి నెలా రూ.10వేలు ఆర్థిక సాయం అందించనున్నట్లు పేర్కొన్నారు. పథకంలో భాగంగా రూ.7 వేలు అర్చకుడికి, రూ.3 వేలు ధూప, దీప, నైవేద్యానికి వినియోగించాల్సి ఉంటుందన్నారు. సంబంధిత సొమ్ము ప్రతి నెలా అర్చకుడి ఖాతాలో ఆన్ లైన్ ద్వారా ప్రభుత్వం జమచేయనుంద న్నారు. తద్వారా ప్రతి రోజూ ఆయా దేవాలయాల్లో నిత్యం దీపం వెలిగించి, ధూప, దీప, నైవేద్యాలు అమలు అవుతాయన్నారు.కూటమి ప్రభుత్వం అందించే ఆర్థిక సాయంతో ఎంపిక చేసిన దేవాలయాల్లో నిర్విరామంగా ధూప దీప నైవేద్య కార్యక్రమాలు కొనసాగుతాయని, అంతేగాక ఆలయాల్లో సేవలు నిర్వహిస్తున్న అర్చకులకు ఆర్థిక స్వావలంబన చేకూరుతుందని మంత్రి దుర్గేష్ అన్నారు. త్వరలోనే మరిన్ని ఆలయాలు ఎంపికయ్యేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబునాయుడు, దేవదాయ, ధర్మదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణరెడ్డికి మంత్రి కందుల దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్మీ ర్యాలీకి శ్రీ అగస్త్య రూ.లక్ష విరాళం

మొదటిపేజి తరువాయి

సంవత్సరంలోనే ఎంపిసిలో జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని సాధించడమే కాక, ఐఐటి, నీట్ విభాగాల్లో అత్యుత్తమ ర్యాంకులతో ప్రతిష్టాత్మక యూనివర్శిటీల్లో సీట్లు సాధించినట్లు తెలిపారు.

## సుపరి పాలనతో కూటమి ప్రభుత్వం సూపర్ పాలన

మొదటిపేజి తరువాయి

నూకరాజు,సాగి చిన్నమ్ములు, బత్తుల లక్ష్మి, పూజారి సత్యవతి, గూడెం సీత, గూడెం చిన్నాలమ్మ, గూడెం శ్రీను గూడెం గోపాలకృష్ణ,,గంగిరెడ్ల బుజ్జి, ఉగ్గిన సత్తిబాబు, అన్నిక వెంకటలక్ష్మి, తెడ్ల లక్ష్మి, కోవూరి గంగాధర్, గిమ్ముల పెంటయ్య, మొండెం రాజబాబు, పోసిన బుజ్జి మరియు కూటమి నాయకులు, మహిళలు,రాజవొమ్మంగి సొసైటీ సీఈఓగోపాలకృష్ణ, అప్పారావు, జడ్డంగి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు స్థానిక సిఐ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో, ఎస్ ఐ చినబాబు, అడిషనల్ ఎస్ ఐ విజయకుమార్ బందోబస్తు నిర్వహించారు.

## దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు

మొదటిపేజి తరువాయి

వారి ఆలయానికి రూ.75లక్షలు దేవాదాయశాఖ నుంచి విడుదల అయినట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి. ఆయా ఆలయాల అభివృద్ధికి గ్రాంట్లు మంజూరు చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు

## చిగురుకోట పిఎసిఎస్ అధ్యక్షునిగా

## చలసాని జగన్ మోహన్ రావు ఏకగ్రీవం



ముదినేపల్లి ,మేజర్‌న్యూస్ : ముదినేపల్లి మండలం చిగురుకోట పిఎసిఎస్ అధ్యక్షునిగా చలసాని జగన్ మోహన్ రావు ఏకగ్రీవంగా త్రీ మెన్ కమిటీ ఎన్నుకుంది. సభ్యులుగా బట్రాజు శ్యామలరాజు, కంచె కోటేశ్వరరావును ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గం టిడిపి కో కన్వీనర్ , ఏపీ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్ ఏలూరు పార్లమెంట్ మహిళా కార్యదర్శి కంతేటి పద్మ, పిఎసిఎస్ కార్యదర్శి ఎర్రంశెట్టి శేషుమాధవన్, గ్రామ పార్టీ అధ్యక్షులు గంగరాజు , కార్యదర్శి నాని, బొప్పలపూడి సత్యనారాయణ, టిడిపి నాయకులు,రైతులు,బ్యాంకు సభ్యులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి

## రూ.1 లక్ష విరాళంగా ఇచ్చిన గొర్రెల శ్రీధర్



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ తాడేపల్లిగూడెం పట్టణం 32వ వార్డు కడకట్లలో పట్టణ, పరిసర గ్రామ ప్రజలకు ఉపయోగపడేలా ఏర్పాటుచేసిన స్విమ్మింగ్ పూల్ కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి 1 లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఎప్పటినుంచో ప్రజలకు అందుబాటులోకి తీసుకు వద్దామని అప్పటి 2014 నుండి 2019 కూటమి ప్రభుత్వంలో దివంగత నేత పైడికొండల మాణిక్యాలరావు అప్పటి మున్సిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ ప్రయత్నం చేశారు. కానీ కొన్ని అనివార్య కారణాలవల్ల అప్పుడు పూర్తి గాని స్విమ్మింగ్ పూల్ గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైంది.

కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ఇప్పటి శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలతో పునర్నాణం కు సంబంధించిన సూచనలను చేశారు. ఈ నేపథ్యంలో తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ వారి తండ్రి పేరు మీద గొర్రెల లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయలు అందజేశారు. అనిల్, కాంట్రాక్టర్ శివ వారి మిత్రబృందం చేస్తున్న కృషిని రేపు అభినందించారు. నియోజకవర్గ శ్రమిస్తున్న వలవల బాబ్జిని బొలిశెట్టి శ్రీనివాసుని శ్రీధర్ అభినందించారు. రానున్న కాలంలో తాడేపల్లిగూడెం తెరస్థాయిగా నిలిచి ఉండేలా ప్రతి ఒక్కరు సాయపడాలని సూచించారు.

## ఎస్ ఇల్లింద్ర పర్రు సొసైటీ ప్రగతికి నిరంతరం కృషి

### - చైర్మన్ నడింపల్లి సత్యనారాయణ రాజు

పెనుమంట్ర మేజర్‌న్యూస్ : సొసైటీ ప్రాంగణంలో ఆదివారం జరిగిన ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో చైర్మన్ నడింపల్లి సత్యనారాయణ రాజు, సొసైటీ సభ్యులు వెలగల ప్రభాకర రెడ్డి, వనం వెంకట శ్రీనివాస్ ప్రమాణం చేశారు.తన పూర్వ అనుభవంతో రైతులకు సేవలు అందిస్తానని చైర్మన్ నడింపల్లి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పితాని తనయుడు పితాని వెంకట్, మండల టీడీపీ అధ్యక్షులు వెలగలబుల్లి రామిరెడ్డి, దేశం క్లస్టర్ కన్వీనర్ చింతపల్లి రామ కృష్ణ, స్థానిక రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి విషయంలో

## రాజీ లేదు -అవినీతిని క్షమించేది లేదు

మొదటిపేజి తరువాయి

గుర్తించి వారికి ప్రభుత్వపరంగా రావాల్సిన రాయితీల కోసం కృషి చేస్తానన్నారు. సమాజంలో గౌరవంగా జీవించేందుకు ఇళ్ల స్థలాలకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నియోజకవర్గం నుంచి ఏపియుడబ్ల్యూజె డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యదర్శిగా ఇటీవల ఎన్నికైన టివి-9 రిపోర్టర్ కాటే భీమ శంకరం, జిల్లా ఉపాధ్యక్షుడు బోడపాటి ప్రసాద్, జిల్లా జాయింట్ సెక్రటరీ కుడుపూడి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గంపల పృథ్విరాజ్, జి.రాంబాబు (ఏపీఎమ్ఎఫ్) లను మంత్రి సుభాష్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్, కంచుమర్తి బాబురావు తదితరుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

## పదవులు అలంకరించడం అలంకార ప్రయానికి కాదు

## అభివృద్ధి చేసి చూపించాలి

మొదటిపేజి తరువాయి

అన్నారు. ఇప్పటికీ ఆ రోడ్డు పరిస్థితి ఎలా ఉందో మీ అందరికీ తెలిసిన విషయంకదా అని అన్నారు. ఆ రోడ్లో రామవరం లో పెద్ద పెద్ద గుంతలు ఉంటే వాటిని గ్రావెల్ బూడిదతో పోర్చుటం జరిగిందని నువ్వు రోజు ఆ రోడ్డు మీద వస్తున్నావ్ ఒక్కసారైనా దృష్టి పెట్టావని అడిగారు. మోడల్ డిగ్రీ కాలేజ్ తెచ్చానని గొప్పలు చెప్పుకుంటున్నావ్ ఎక్కడో జగ్గంపేటకు ఐదు కిలోమీటర్లు దూరంలో ఉన్న అటవీ ప్రాంతం జటాత్రి కొండపై 25 సెంట్లు శంకుస్థాపన చేసి విద్యార్థులు విద్యార్థునులు వెళ్లడానికి అవకాశం లేని ప్రాంతం కావడంతో అప్పటి జగ్గంపేట వైస్ ప్రెసిడెంట్ కోర్టుకు వెళ్లి దాన్ని నిలుపుదల చేయటంతో మళ్లీ జగ్గంపేట నడిబొడ్డులో సర్వాంగ సుందరంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో శంకుస్థాపన చేయటమే కాకుండా ఒక సంవత్సరంలో పూర్తి చేసి మళ్లీ ఆయనతోనే ప్రారంభించడం జరిగిందని అన్నారు. మంత్రి పదవి చేసేదని గొప్పగా చెప్పుకుంటున్నాడు ఆ శాఖకు సంబంధించిన రిజిస్టర్ కార్యాలయం కూడా నిర్మించలేని స్థితిలో ఆయన మంత్రి పదవి వెలగబెట్టా అన్నారు. పుష్కర ఎత్తిపోతల పథకానికి 63 వేల ఎకరాల ఆయకట్టుకు సంబంధించి తాళ్లూరు, రాజుపూడి, య ర్రంపాలెం, బొర్రంపాలెం లిఫ్ట్ లను ఏర్పాటు చేసుకున్నామని తెలియజేశారు. టిడిపి ప్రభుత్వం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తే తర్వాత వచ్చిన ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి రైతు పక్షపాతిగా నిధులు కేటాయించారని దీంట్లో నీ పనోడితనం ఏమీ లేదని ఎమ్మెల్యే అన్నారు. మల్లవరం ఎత్తిపోతల పథకానికి 130 కోట్ల కేటాయించి 20 శాతం పనులు పూర్తి చేస్తే దానిని జగన్ రెడ్డి పక్కన పెట్టినప్పుడు నువ్వు గత ప్రభుత్వంలో రెండు సంవత్సరాలు ఇన్ఛార్జిగా పని చేశావు అప్పుడు జగన్మోహన్ రెడ్డి ని అడిగి మల్లవరం ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేయాలని ఎందుకు అనిపించలేదు నీకు అని ప్రశ్నించారు. అప్పటి ఎమ్మెల్యే చేతగాని వాడిగా ఉన్నాడు కాబట్టే నిన్ను ఇన్ఛార్జి చేశారని చెప్పుకున్నావు కదా మరి నీకు ఆ ఎత్తిపోతల పథకం కనపడలేదా అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నేను శాసనసభ్యులు అయిన తర్వాత అభివృద్ధి సంక్షేమం మీద దృష్టి పెట్టానని నియోజకవర్గం లోని నాలుగు మండలాల అభివృద్ధిపై ప్రణాళికలు రూపొందించుకున్నానని వాటి దస్త్రాలను విలేకరులకు చూపించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని కత్తిపూడి కాకినాడ, సామర్లకోట, గోకవరం ప్రత్తిపాడు సామర్లకోట, ఇలా నియోజవర్గంలోని నేషనల్ హైవే కన్వర్టివిటీ లను కలుపుతూ ఒక రింగ్ రోడ్డు కూడా ఏర్పాటు చేయడానికి కేంద్రమంత్రి ఘట్కారి గారిని కలవడం జరిగిందని దానికి సంబంధించిన వివరాలను కూడా విలేకరులకు చూపించారు. అక్టోబర్ నుండి ఈ ప్రాజెక్టు కూడా మొదలవుతుందని అన్నారు. వీటన్నిటి పైన బహిరంగ చర్చకు నువ్వు సిద్ధమా అంటూ ఆయన పలు ప్రశ్నలు అందించారు.

ప్రజా క్షేత్రం ఉంటూ ప్రజలకు అభివృద్ధి సంక్షేమం చేయటమే లక్ష్యంగా పనిచేయాలని పదవులను అలంకారప్రాయంగా అలంకరించి నేను ఇన్ని పదవులు అనుభవించాలని చెప్పుకోవడం తప్ప వాటి వల్ల ఈ ప్రాంతానికి మేలు జరిగిందో తెలియజేయాలని జ్యోతుల నెహ్రూ అభివృద్ధి చేయటానికే పార్టీలు మారిన పదవులు అలంకరించిన ప్రజల కోసమే పని చేస్తానని అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ గా జ్యోతుల నెహ్రూ ఎప్పుడో కొనసాగుతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, బుర్రి సత్తిబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, జనసేన నాయకులు ఉలిసి ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

# పార్వతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి






**– ఐటీడీఏను ముట్టడించిన గిరిజనులు**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** గిరిజన మహిళ కాకూరి పార్వతి మృతికి కారుకులైన వైద్యులపై క్రిమినల్ కేసులు వెయ్యాలని, పార్వతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయాన్ని గిరిజనులు ముట్టడించారు. ఈనెల 11వ తేదీన వై రామవరం మండలం జాజిగడ్డ గ్రామానికి చెందిన కాకూరి పార్వతి రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో మృతి చెందిన సంఘటనపై ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం రంపచోడవరం ఐటీడీఏను ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఒక ఆదివాసి బిడ్డ తన ప్రాణాలను కోల్పోవాల్సి వచ్చిందని పార్వతి ప్రసవం సమయంలో వైద్యులు తక్షణమే స్పందించి ఉంటే పార్వతి మరణించి ఉండేది కాదని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ప్రసవం చెందిన తర్వాత కొంతమందికి రక్తస్రావం అవటం సహజమే అని అయితే మొదటి కాన్పు సహజంగా జరిగినప్పుడు రెండవ కాన్పులు రక్తస్రావం సంఘటన ఎందుకు చోటుచేసుకుందని ఆయన వైద్యులను ప్రశ్నించారు. పార్వతికి అటువంటి ప్రాబ్లం ఉండి ఉంటే మొదటి ప్రసవంలో కూడా ఇటువంటి సంఘటన జరిగి ఉండేది కదా రెండవ కాన్పులు మాత్రమే ఎందుకు జరిగిందని ఆయన అన్నారు. పార్వతి మరియు ఆమె భర్త ముందు నుండి సహజ ప్రసవం జరిగే పరిస్థితి లేకపోతే ఆపరేషన్ ద్వారా డెలివరీ చేయండి అని బ్రతిమిలాడుకున్నారని ఆయన ఆస్పటల్ వర్గాలు వారి విన్నపాన్ని పట్టించుకోలేదని ఆయన మండిపడ్డారు. 11వ తేదీన పార్వతికి పురిటి నొప్పులు ప్రారంభమైనప్పుడు అందుబాటులో వైద్యులు లేరని వైద్యులు వచ్చే సమయానికి పార్వతి పురుషులు భరించలేక స్పృహను కోల్పోయిందని, ఆ సమయంలో డెలివరీ ప్రాసెస్ జరుగుతుందని బిడ్డ మధ్యలోనే స్టక్ అవడం వలన లేటుగా వచ్చిన వైద్యురాలు బిడ్డని బలవంతంగా బయటికి లాగేయడంతో తీవ్ర రక్తస్రావం కలిగి కొద్దిసేపటికి పార్వతి మృతి చెందిందని ఈ విషయాన్ని వెంటనే తన భర్త దుర్గాప్రసాద్ కు వైద్యులు వెల్లడించలేదని ఆయన మండిపడ్డారు. పార్వతి మృతి చెందిన విషయాన్ని గోప్యంగా ఉంచి వారికి అనుకూలంగా ఫార్మాలిటీస్ అన్ని పూర్తి చేసి భర్త శాత సంతకం చేయించి చనిపోయిన పార్వతిని భర్త చేతిలో ఉంచారని, ఆ సమయంలో ఏం చేయలేని భర్త దుర్గాప్రసాద్ నిస్సహాయ స్థితిలో మృతి చెందిన తన భార్య మృతి దేహాన్ని దుఃఖంతో తీసుకెళ్లి దహన సంస్కారాలు చేశారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. మృతి చెందిన తర్వాత వైద్యుల నిర్లక్ష్యం లేనప్పుడు వైద్యులు ఎటువంటి తప్పు చేయనప్పుడు ఈ విషయం ఎందుకు ఐదు రోజుల తర్వాత బయటకు వచ్చిందని ఆయన అధికారులను ప్రశ్నించాడు. ఆస్పత్రిలో ఉండే సిబ్బంది మధ్య కూడా సఖ్యత లేదని దీని మూలాన ఆసుపత్రిలో రెండు వర్గాలు ఏర్పడి వైద్యం కోసం వచ్చిన ఆదివాసులను చంపుతున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు పార్వతి బిడ్డ తల్లి లేని అనాథగా మారిపోయిందని తల్లి లేని లోటుని తండ్రి పూడ్చలేడని, తండ్రి దుర్గాప్రసాద్ కూడా తమ సంఘంతో మాట్లాడుతూ నాకు జరిగిన అన్యాయం మరి ఎవరికి జరగకూడదని దుఃఖాన్ని వెల్లడించినట్లు ఆయన తెలియజేశారు. ఈవిషయంపై తక్షణమే వైద్యుల్ని సస్పెండ్ చేసి వారిపై విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఐటీడీఏ పీవో సింహాచలం వారికి ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. బాధ్యులపై చర్య తీసుకోకుంటే ఆదివాసి సంక్షేమ పరిషత్ తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని పిఓకి తెలియజేశారు, ఈ విషయంపై స్పందించిన పిఓ దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే ఈ విషయంపై ఇప్పటికే జాతీయ షెడ్యూల్ ట్రైబ్స్ కమిషన్ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని అలాగే జాతీయ మానవ హక్కుల కమిషన్ కూడా ఫిర్యాదు చేయబోతున్నట్టు సంక్షేమ పరిషత్ నాయకులు తెలియజేశారు. అనంతరం నరసాపురం మెటల్ క్వారీపై ఫిర్యాదు చేయడం జరిగింది, మెటల్ వారిపై 15 రోజుల్లో నివేదిక అందజేయాలని సబ్ కలెక్టర్ పిఓ ఆదేశాలు జారీ చేశారు. నాన్ ట్రైబల్స్ ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనపరుచుకోవాలని మరియు అక్రమ కట్టడాలు తొలగింపు ప్రక్రియ తక్షణమే ప్రారంభించాలని ఆదేవ శంఖం పరిస్థితి నాయకులు ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై కూడా స్పందిస్తూ సబ్ కలెక్టర్ కి అన్ని రకాల ఆక్రమణలను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారని సంక్షేమ పరిషత్ నాయకులు తెలియజేశారు. అనంతరం ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ పి ఓ కట్టా సింహాచలం హామీ అనుసారం ప్రస్తుతం ఈ ఆందోళన విరమిస్తున్నామని పిఓ ఇచ్చిన హామీలు నెరవేర్చుకుంటే ప్రజా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయవలసిన అవసరం ఉందని దీనికి ప్రతి ఒక్క ఆదివాసి కలిసి రావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన పోలీస్ శాఖ వారికి, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్తు జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు మోడిగ నూకరాజు, ఆదివాసి చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు లచ్చిరెడ్డి, ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ ఉపాధ్యక్షురాలు దొరగా ఎర్రమ్మ, , డివిజన్ కోఆర్డినేటర్ పీట ప్రసాద్, నాయకులు పురుషోత్తం, మల్ల సత్యనారాయణ, కడపల కాసులమ్మ, అబ్బాయి దొర, కారు నాగరాజు, నర్సాపురం గ్రామస్తులు, మామిడి చిన్నారెడ్డి సరంపెటా గ్రామస్తులు, బోలుకొండ గ్రామస్తులు, గడిచిన్నయపాలెం గ్రామస్తులు, పెద్ద మునకన, చిన్న మునకన గడ్డ గ్రామస్తులు, పనుకురాతి పాలెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వాడి వేడిగా మండల పరిషత్ సమావేశం




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం సోమవారం వాడి వేడిగా జరిగింది. ఎంపీపీ కుండా అన్నపూర్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు సభ్య లు సమస్యలు ఏకరువు పెట్టారు. గ్రామ పంచాయతీలకు రావలసిన స్టాంప్ డ్యూటీ నిధులు 2022 నుంచి ప్రభుత్వం నిలిపివేయడం, గ్రామ పంచాయతీలు ఆర్థిక సమస్యలతో సతమవుతున్నాయని స్టాంప్ డ్యూటీ నిధులు సర్దుబాటు అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సర్పంచులు మెర్ల రాము గెడ్డం సుధా, పాల నాగేశ్వరరావు, నరాలశెట్టి వెంకన్న, తదితరులు డిమాండ్ చేశారు. అలాగే 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీ ఖాతాలకు సర్దుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపిటిసిలకు ఏడాదికాలంగా గౌరవ వేతనం చెల్లించకపోవడం, పశువుల షెడ్లు నిర్మించి 7 నెలలు కావస్తున్నా సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంపై మెర్లపాలెం ఎంపిటిసి వీరబాబు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. అలాగే లొల్ల లాకుల సమీపములో లొల్ల కొత్త వంతెన వద్ద నిర్మించిన నూతన సైఫాన్ నిర్మాణంతో ర్యాలి పంట పొలాలు ముంపు బారిన పడే ప్రమాదం ఉందని జెడ్పిటిసి బోణం సాయిబాబా సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైనేజీ అసిస్టెంట్ ఇంజనీర్ జయలక్ష్మి మాట్లాడుతూ సైఫాన్ నిర్మాణంతో ముంపు బారిన పడే ర్యాలీ పంట పొలాల సమస్యని పరిష్కారానికి మరిన్ని నిధులు సమకూర్చి ముంపు సమస్య పరిష్కరించేందుకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కృషి చేస్తున్నారు అని అన్నారు. నార్క్ డిమిల్లిలో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సర్పంచ్ పాలనాగేశ్వరరావు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. విద్యా వైద్య ఉపాధి హామీ హౌసింగ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ తదితరు శాఖలకు చెందిన అధికారులు ప్రభుత్వ పరంగా అమలు చేస్తున్న పథకాల గురించి సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామన్, తాసిల్దార్ టీ.రాజేశ్వరరావు, సర్పంచులు, ఎంపిటిసిలు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగాసనా పోటీలకు యూసిఈకె విద్యార్థులు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కోకనాడ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి యోగాసనా పోటీలలో యూసిఈకే విద్యార్థులైన థర్డ్ ఇయర్ పెట్రోలియం ఇంజనీరింగ్ చదువుతున్న కె.అభిరామ్, ఆర్టిస్టిక్ సోలో విభాగంలో ఫస్ట్ ప్లేస్, ట్విస్టింగ్ బాడీ ఇండివిడ్యువల్ విభాగంలో ఫస్ట్ ప్లేస్, సెకండ్ ఇయర్ మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న ఎ.గీతా సంజన, ఎస్.శైలజలు ఆర్టిస్ట్ ఫెయిర్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచి వచ్చే నెల ఆగస్టులో జరిగే రాష్ట్రస్థాయి యోగాసనా పోటీలకు ఎంపికయ్యారు. వీరిని వీసీ సిఎస్ఆర్‌కె ప్రసాద్ అభినందించారు.

# ప్రజలు విశ్వాసానికి నిదర్శనం కూటమి ప్రభుత్వ సుపరిపాలన



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటికి సంక్షేమం తీసుకెళ్లాలన్నదే కూటమి ప్రభుత్వ సంకల్పమని, ఆంధ్ర రాష్ట్రంలో కొనసాగుతున్న సుపరిపాలనే ప్రజల విశ్వాసానికి నిదర్శనమని కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక 21వ డివిజన్ నందు ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు అందించి ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెరుగైన పరిపాలన వైపు ముందడుగు వేస్తోందని, ప్రతి కుటుంబానికి విద్య, వైద్యం, ఉపాధి పూర్తి స్థాయిలో కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పసగడుగుల శేషగిరిరావు, బూడి ప్రకాష్, సయ్యద్ అలీ, తెప్పల రామలింగేశ్వరరావు, మండపాక దుర్గాప్రసాద్, తాడిచర్ల వెంకటేశ్వరరావు, అన్వర్, ఇమామ్ సాహెబ్, ఇమంది చంద్రరావు, మజ్జి దుర్గాప్రసాద్, ఆయేషా, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రీట్ వెండర్స్‌తో కమీషనర్ సమావేశం




**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘంలో గల టౌన్ వెండింగ్ కమిటి సభ్యుల ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా వెండింగ్ జోన్స్ గుర్తించాలని, వాటిలో గ్రీన్ జోన్, రెడ్ జోన్‌లపై సమావేశంలో చర్చించారు. అలాగే మరికొన్ని ప్రదేశాలను గుర్తించాలని, కమీషనర్ కమిటి సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిపిఓ ఫణికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, కౌన్సిలర్ యర్రా శ్రీనివాస్, మెప్మా సిఎంఎం భ్రమరాంబ, సిఓలు శ్రీదేవి, నర్గీస్, టిఎల్ఎఫ్ ఓబిలు పూల భవాని, లక్ష్మీ, టిఎల్ఎఫ్ ఆర్పి సత్యవాణి, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ ఎలైట్ ప్రజాహిత కార్యక్రమాలు అభినందనీయం - కలెక్టర్



కాకినాడ,మేజర్‌న్యూస్ : లయన్స్ ఎలైట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్మించిన రక్షత నీటి ప్రాజెక్టును సోమవారం సాయంత్రం స్థానిక వివేకానంద పార్క్‌లో జిల్లా కలెక్టర్ షమ్మోహన్ సగిలి ప్రారంభించారు. సమావేశానికి లయన్స్ జోన్ చైర్ పర్సన్ క్లబ్ పూర్వాధ్యక్షులు మైలవరపు సత్యనారాయణ అధ్యక్షత వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించడంలో లైన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని కొనియాడారు. ముఖ్యంగా లయన్స్ ఎలైట్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడలు, విద్యా, వైద్య కార్యక్రమానికి కూడా అధిక ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ అన్నారు. ప్రతిరోజు వందలాదిమంది సంచరించే ఈ ప్రాంతంలో రక్షిత మంచినీటి ప్రాజెక్టు ఏర్పాటు చేయాలన్న ఆలోచన సత్యనారాయణకు రావడం గొప్ప విషయమని దీని ద్వారా అందరికీ ఆరోగ్యకరమైన నీటిని అందించడానికి ఎంతో వీలుంటుంది అన్నారు. మూడు రకాల నీటిని ఒకే ప్రాజెక్టు ద్వారా ప్రజలకు అందించే విధానం అపూర్వమని కొనియాడుతూ నీరు, చల్లని నీరు ,వేడి నీరు ,ఇలా ఒకే సమయంలో మూడు విధాలుగా రావడం వల్ల ప్రజలకు ఎంతో మేలు చేసిన వారయ్యారని సత్యనారాయణ సేవలను కొనియాడారు.లయన్స్ ఎస్టేట్ గవర్నర్ వజ్రపు కోటేశ్వరరావు రాజమండ్రి మాట్లాడుతూ ఈ మంచినీటి ప్రాజెక్టు ఎంతో విలువైనదని దీన్ని ఏర్పాటు చేయడంలో జోన్ చైర్పర్సన్ సత్యనారాయణ అభినందనీయమని అన్నారు జిల్లాలో అన్ని ప్రాంతాలందు ఈ తరహా వాటర్ ప్రాజెక్ట్ను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యకర పరిస్థితులను కల్పించిన వారు అవుతామని చెప్పారు పూర్తిస్థాయి ఆటోమేటిక్ వాటర్ ప్రాజెక్టును దేవు శేషమాంబ స్పాన్సర్ చేశారని క వివరిస్తూ ఆమెను కలెక్టర్ చేతుల మీదుగా సత్కరించి ప్రత్యేక జ్ఞాపకం అందజేశారు.రక్షిత మంచినీటి ప్రాజెక్టు దాత రూపకర్త మరియు లయన్స్ జోన్ చైర్ పర్సన్ మైలవరం సత్యనారాయణ మాట్లాడుతూ తాను అధ్యక్ష బాధ్యతలు నిర్వహించిన సమయంలో క్లబ్ ఆధ్వర్యంలో మిత్రుల సహకారంతో వైద్య శిబిరాలతో పాటు విద్య అవగాహన సదస్సులను కూడా నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ మంచినీటి ప్రాజెక్టు తన డ్రీమ్ ప్రాజెక్టుగా ప్రస్తావిస్తూ దీని ద్వారా వేలాదిమందికి స్వచ్ఛమైన నీటిని అందించేందుకు ఎంతో వీలుంటుందని అన్నారు. ఈ నీటి ప్రాజెక్టు ఏర్పాట్లు సంబంధిత అధికారులు అందించిన సహాయ సహకారాలకు ధన్యవాదాలు తెలిపారు.లయన్స్ ఎలైట్ క్లబ్ అధ్యక్షులు కందాలం రవీంద్రనాథ్ మాట్లాడుతూ గత దశాబ్ద కాలం పైగా లయన్స్ ఎలైట్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాక క్రీడాభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరిగిందని చెప్పారు. క్లబ్బు వ్యవస్థాపకులు ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ముంజులూరి విశ్వేశ్వరరావు స్వీయ పర్యవేక్షణలో అద్భుతమైన ప్రగతిని సాధించడమే కాక లయన్స్ డిస్ట్రిక్ట్‌లో ప్రత్యేక స్థానంలో నిలిచిందని కందాలం రవి అన్నారు. విజన్ కలిగిన నాయకుడు విశ్వేశ్వరరావు అని రవి ప్రస్తావిస్తూ క్లబ్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారని అన్నారు.

కార్యక్రమంలో క్లబ్ అడ్మినిస్ట్రేటర్ ముంజలూరి విశ్వేశ్వరరావు, పిడిజి బాదం బాలకృష్ణ, లింగమల కృష్ణమూర్తి, లైన్స్ డిస్ట్రిక్ట్ ప్రథమ వైస్ ప్రెసిడెంట్ గవర్నర్ చిట్నీడి శ్రీనివాస్, కామర్స్ అధ్యక్షులు గ్రంధి బాబ్జి, కార్యదర్శి వడ్డాది ఆదిత్య, కోశాధికారి నేదునూరి రామలింగేశ్వర శర్మ, ఉపాధ్యక్షులు రాఘవరావు, రామసాగర్, సంయుక్త కార్యదర్శి టీవీ సత్యనారాయణ, కటకం శ్రీనివాస్, కెప్టెన్ అజ్జరపు మల్లికార్జునరావు, మండలీక వెంకట శాస్త్రి, నల్లమిల్లి సత్తిరెడ్డి, సుబ్రహ్మణ్యం, రంగాభట్ల శ్రీనివాసరావు, క్లబ్ సంయుక్త కార్యదర్శి టి.వి.సత్యనారాయణ, ఆర్.పి.ఆర్.విఠల్, చల్లా శ్రీనివాస్ నిరంజన్ కెప్టెన్ మల్లికార్జున్ రావు, చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎం.రవి కుమార్, చార్మినార్ నల్లమిల్లి సత్తిరెడ్డితో పాటు వివేకానంద వాకర్స్ క్లబ్ అధ్యక్షులు సిరి శ్రీనివాస్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

# చట్టిలో ఘనంగా విశ్వ కోయ భాషా దినోత్సవం





**– ముఖ్య అతిథిగా చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్**

**చింతూరు, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతరామరాజు జిల్లా చింతూరు లో సోమవారం ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి, చింతూరు డివిజన్ కమిటీ, చట్టి పెస కమిటీ ఆధ్వర్యంలోపొడియం రామకృష్ణ, జేఏసీ డివిజన్ చైర్మన్ జల్లి నరేష్ నేతృత్వంలో ముందుగా గ్రామ పూజారులు ద్వారా ఆదివాసీ ఉద్యమకారులు కొమరం భీం, బిర్స్ ముండా ఫొటోలకు పూలమాలవేసి పూజ కార్యక్రమం చేసి ఆదివాసీ జెండా ఎగారావేయడం జరిగింది. అనంతరం చింతూరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ ముఖ్య అతిథిగా హాజరై చట్టి లో చింతూరు డివిజన్ స్థాయిలో ఘనంగా 8వ విశ్వ కోయ భాషా దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ కోయ భాషా ప్రామాణిక డిక్షనరీ కమిటీ సమన్వయకర్త మడివి నెహ్రూ మాట్లాడుతూ..

ఈ కోయ భాషా దినోత్సవం ఉద్దేశ్యం ఈ దేశ అత్యంత ప్రాచీన మూల తెగ ఐన కోయ సమాజం దేశంలో శువుషాలంగా విస్తరించిన కోయ భాషా అంతరించే ప్రమాదంలో ఉండడం ఉనికిని కోల్పోయే దుస్థితికి కారణం కోయ భాషా గుర్తింపు లేకపోవడం ప్రధాన కారణం అని అందుకే కోయ భాషకి 8 షెడ్యూల్ ప్రకారం భాషా గుర్తింవు లక్ష్యంతో మొదలు పెట్టడం జరిగిందని, అందుకు జాతీయ స్థాయిలో 2014 నుండి కృషి మొదలైందని 2017లో ప్రామాణిక డిక్షనరి రూపొందించి కేంద్రప్రభుత్వానికి మరోసారి విన్నవించమని, అది ఇంకా ప్రభుత్వంలో పెండింగ్లో ఉందని ఈ సభా ముఖంగా ప్రభుత్వాన్ని 8 వ షెడ్యూల్ ప్రకారం కోయ భాషా గుర్తింపు అనివార్యమని డిమాండ్ చేశారు. అలానే ప్రామాణిక వర్క్ షాపులు నిర్వహించి డిక్షనరీలో మరిన్ని పదాలు చేరేలా భాషా సంవరుద్ది పేరేగాలా సహకరించాలని, మాతృ భాషైన కోయ భాషలో ప్రాథమిక విద్యాని అందించాలని, కోయ భాషా టీచర్ల నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం సానుకూలంగా స్పందించిన చింతూరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ ఐఎఎస్ మాట్లాడుతూ 8 వ షెడ్యూలు ప్రకారం కోయ – గోండి భాషా గుర్తింపు కోసం ప్రభుత్వానికి మీ తరుపున కృషి చేస్తానని, ప్రామాణిక వర్క్ షాప్‌లు నిర్వహించడానికి చింతూరు ఐటిడిఎ తప్పక సహకరిస్తామని, ప్రాథమిక విద్య కోయ భాషలో అందించేందుకు కృషిచేస్తామని, కోయ భాషా టీచర్ల నియామకం విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు. తరువాత చట్టి గ్రామ పూజారులకు, పెద్దలకు శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చింతూరు డివిజనలోని నాలుగు మండలాల ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఆదివాసీ జేఏసీ చైర్మన్ జల్లి నరేష్, ఆదివాసీ గిరిజన సంఘము రాష్ట్ర నాయకులు సిసం సురేష్, ఉద్యోగ తిమ్మా సాయి, ఆదివాసి సీనియర్ నాయకులు కుర్సం సుబ్బా రావు, ఆత్రం నవీన్, న్యాయవాది ఇల్లా చిన్నారెడ్డి, తుర్రం రామయ్య, ఎపిఎజెఎసి రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్, కూనవరం జెడ్పిటిసి గుజ్జా విజయ, ఆదివాసి ఉద్యోగ నాయకులు తిమ్మ సాయి, సోడె నారాయణ, తుర్రం లక్ష్మయ్య, తుర్రం రామయ్య, తోడెం దేశయ్య, ముచ్చిక సింగయ్య, కణితి గణేష్, ఆదివాసీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాకా సీతరామయ్య జేఏసీ ఎటపాక ఛైర్మెన్ కుంజా శ్రీనివాస్, చింతూరు ఎంపీపీ సవలం అమల, చట్టి సర్పంచ్ రవ్వ భద్రమ్మ, ఏజి కోడేరు సర్పంచ్ బి.సుబ్బులక్ష్మి, నాయకులు పొడియం లక్ష్మణ్, వివిధ గ్రామాల పెద్దలు తుర్రం రామయ్య, రవ్వ ప్రసాద్, పూజారులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# వెంకన్న సన్నిధిలో సినీ నటి శ్రీదేవి




ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : కోర్టు సినిమా నటి శ్రీ దేవి కుటుంబ సభ్యులతో కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించి స్వామివారి చిత్రపటం అందించారు.

# రైతుల అభ్యున్నతికి కృషి



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** రైతులకు సకాలంలో రుణాలు ఎరువులు అందిస్తూ రైతుల అభ్యున్నతికి కృషి చేస్తామని వసంతవాడ సహకార సంఘం అధ్యక్షులుగా నియమితులైన దండు సీతారామ రాజు అన్నారు. సోమవారం ప్రభుత్వంనియమించిన త్రిసభ్య కమిటీ సభ్యులుగా దండు సీతారామరాజు, కరుటూరి రామ్మోహన్రావు, కాయల గంగా చలం ప్రమాణ స్వీకారం అట్టహాసంగా చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘాన్ని లాభాల బాటలో పయనించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. నాకు బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు ముదునూరి వెంకటరాజు, కరటూరి నరసింహారావు, ముల్లపూడి భాస్కరరావు, జుజ్జవరపు హరిబాబు, చిటికెన సత్యనారాయణ, తోటకూర సుబ్బరాజు, గాదిరాజు రామకృష్ణంరాజు, దొడ్డపనేని త్రినాధ రావు, ఇందుకూరి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లిలో గల్లంతయిన మృతదేహం లభ్యం





ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వాడపల్లి సమీపంలో శనివారం తెల్లవారుజామున గోదావరిలో గల్లంతయిన పామర్తి దినేష్ మృతదేహాన్ని సోమవారం పోలీసులు గుర్తించారు. ఖమ్మం జిల్లాకు చెందిన దినేష్ గోదావరి శనివారం తెల్లవారుజామున గోదావరిలో స్నానానికి దిగి గల్లంతైన సంఘటనపై జిల్లా కలెక్టర్ రావిలాల మహేష్ కుమార్ ప్రత్యేక దృష్టి సారించారు. పోలీస్ రెవెన్యూ ఎస్‌డిఆర్‌ఎఫ్ బలగాలతో మూడు బృందాలను ఏర్పటు చేసి గౌతమి గోదావరిలో వాడపల్లి నుంచి కోటిపల్లి వరకు విస్తృతంగా గాలించేలా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం ముక్తేశ్వరం సమీపంలోని కోటిపల్లి రేవులో దినేష్ మృతదేహాన్ని గాలింపు బృందాలు గుర్తించాయి. మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పంచనామా నిర్వహించి బంధువులుకు అప్పగించారు. దినేష్ మృతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్రేయపురం ఎస్ ఐ ఎస్.రాము తెలిపారు.

# ఈ ఏడాది పుష్కలంగా రంగంపేట మండలానికి పుష్కర ఎత్తిపోతల నీరు














**రంగంపేట, మేజర్న్యూస్ :** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రంగంపేట మండలానికి పుష్కర ఎత్తిపోతల నీరు పుష్కలంగా అందే సూచనలు కనిపిస్తున్నాయి. రంగంపేట మండలానికి ప్రధానంగా చాగల్లు నాడు వెంకట్ నగర్ ఎత్తిపోతల పథకాల ద్వారా నీరు అందుతుంది. అయితే పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా ఈ మండలానికి ఆరు గ్రామాలకు చెందిన మూడువేలఎకరాలకు నీటి కేటాయింపు ఉంది. ఇందులో గండేపల్లి మండలం బొర్రంపాడు పుష్కర ఎత్తిపోతల పథకము నుండి రంగంపేట మండలంలోని రాయవరం చంద్రుడు ఒడిసిలేరు గ్రామాలకు చెందిన సుమారు 1200ఎకరాలకు నీరు అందే ఏర్పాటు ఉంది. అదేవిధంగా బొర్రం పాడు ఎత్తిపోతలకు దిగువన ఉన్న ఎర్రంపాలెంపుష్కర ఎత్తిపోతల పథకం ఎడమ కాలువ నుండి మర్రి పూడి గ్రామానికి కుడికాలువ నుండి కోటపాడు వెంకటాపురం గ్రామాలకు చెందిన 1800ఎకరాలకు నీరు అందవలసి ఉంది. వాస్తవానికి 3,000 ఎకరాలకు గాను వెయ్యి నుండి 1200 ఎకరాలకి ఇంతవరకు నీరు అందుతుంది.

ఇప్పుడు కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఈ యేడాది ఖరీఫ్ సీజన్లో ఆరు గ్రామాలకు చెందిన 3000 ఎకరాలకు నీరు అందించాలని పట్టుదలతో ఉన్నారు. ఇందులో భాగంగా ఈ పనిని రంగంపేట మండలం సాగునీటి సాధన కమిటీ కన్వీనర్ మర్రి పూడి గ్రామానికి చెందిన పుట్టా సోమన్న చౌదరికి అప్పగించారు. దాంతో ఆయన మిగిలిన సాగునీటి సాధన కమిటీ సభ్యులను కలుపుకొని కార్యాచరణకు దిగడం తో ఫలితంగా అన్ని గ్రామాలకు నీరందే సానుకూల వాతావరణం ఏర్పడింది. గత మూడు నెలలు వ్యవధిలో పుష్కర ఎత్తిపోతల పథకానికి సంబంధించి జగ్గంపేట నాయికంపల్లి ఎర్రంపాలెం గ్రామాల్లో జరిగిన పలు సమావేశాలకు హాజరై రంగంపేట మండలానికి పుష్కర వాటా నీరుపై బలమైన వాదన వినిపించారు. దీనికి తోడు పుష్కర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేశ్వరరావు, సాగునీటి సంఘం డిసి అధ్యక్షులు పాలకుర్తి లక్ష్మీపతిరావులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేసి ఆరు గ్రామాలకు నీరు అందవలసిన ఆవశ్యకతను వివరించారు ఇటీవల సాగునీటి సంఘాల ద్వారా పంట కాలువలను శుద్ధి చేయటంతో మండలంలో ఆరు గ్రామాలకు నీరు అందటానికి ఇప్పుడు మార్గం ఏర్పడింది.

**ప్రత్యేక విజ్ఞప్తి** ..రంగంపేట మండలంలోని ఆరు గ్రామాలతో పాటు అవకాశం ఉన్న దొడ్డిగుంట రంగంపేట గ్రామాల ఆయకట్టుకు కూడా నీరు ఇవ్వాలని మండల సాగునీటి సాధన కమిటీ కన్వీనర్ పుట్టా సోమన్న చౌదరి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఎర్రంపాలెం ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరును విడుదల చేయటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కాగా బొర్రం పాడు ఎత్తిపోతల పథకాన్ని వేధిస్తున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సమస్యను కూడా పరిష్కరించి రంగంపేట మండలానికి పూర్తి న్యాయం చేయాలని ఆయన పుష్కర అధికారులకు ప్రజాప్రతి నిధులకు విజ్ఞప్తి చేశారు.

ఆయకట్టు వివరాలు : మర్రిపూడి 800 ఎకరాలు, కోటపాడు 700 ఎకరాలు, వెంకటాపురం 500 ఎకరాలు, పెదరాయవరం 425 ఎకరాలు, చంద్రేడు 350 ఎకరాలు, ఒడిసెలేరు 225 ఎకరాలు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి సన్నిధిలో కూచిపూడి నృత్య ప్రదర్శన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ది చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆషాఢ మాస జాతర మహోత్సవాలలో భాగంగా భవయామి ఇన్స్టిట్యూషన్స్ ఆఫ్ ఆర్ట్స్ గురువు పవన్ కుమార్ చక్రవర్తుల సారధ్యంలో విద్యార్థినిలు కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. దీనిలో భాగంగా సుమారు 50 మంది విద్యారిణిలు కూచిపూడికి సంబంధించిన వివిధ నృత్యరీతులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా దేవస్థాన ఛైర్మన్ చింతపల్లి శ్రీహర్ష, దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీలు నృత్యప్రదర్శనలు ఇచ్చిన కళాకారిణీలను అభినందించి, నాట్యాచారులు పవన్కుమార్ను సన్మానించారు.

# చమురు, గ్యాస్ నిల్వలపై ఏవైనా అధ్యయనాలు, పరిశోధనలు చేసారా?

**- పార్లమెంట్లో కేంద్రాన్ని అడిగిన**
**రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు**



**కాకినాడ:** పార్లమెంట్ వర్షకాలం తొలిరోజు జరిగిన సమావేశంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గారు పెట్రోలియం, సహజ వాయువుల పై ప్రశ్నోత్తర సమాయంలో పలు ప్రశ్నలను సభలో అడగడం జరిగింది. ముఖ్యంగా గత ఐదు సంవత్సరాలలో కనుగొనబడిన చమురు, గ్యాస్ విల్వల పై ప్రభుత్వం ఏమైన అధ్యయనాలు, లేదా పరిశోధనలు చేపట్టారా..అలాగే రాష్ట్రాల వారీగా, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్టంలో చేపట్టిన మొత్తం అన్వేషణ ప్రాజెక్టుల వివరాలు తెలపాలని పలు ప్రశ్నలను సభలో ఎంపి సానా సతీష్ బాబుగారు ప్రశ్నించారు. అంతేకాకుండావాణిజ్య సాధ్యత మూల్యాంకనం, పర్యావరణ అంచనాలకు అనుసరించే ప్రమాణాలపై వివరాలు వెల్లడించాలని కేంద్రప్రభుత్వాన్ని ఎంపి సానా సతీష్ బాబు కోరారు. అలాగే విషన్ అన్వేషణ్ స్థితి, పెట్టుబడులను ఆకర్షించడానికి సాంకేతిక బదిలీని ప్రోత్సహించడానికి, వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను విస్తరించడానికి తీసుకున్న చర్యలు ఏమిటో తెలపాలని కేంద్రంను ఎంపి సానా సతీష్ బాబు కోరారు.

వీటిపై కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి సురేష్ గోపి సమాదానం ఇచ్చారు. ఆంధ్రరాష్ట్రంలో సహాదేశంలో చమురు, గ్యాస్ నిల్వలను అంచనా వేయడానికి అధ్యయనాలు, పరిశోధన, సర్వేలు మొదలైనవి ఎప్పటిలాగే కొనసాగుతున్నాయన్నారు. వీటిలో నేషనల్ సిస్మిక్ ప్రోగ్రాం ఎయిర్బోర్నగ్రావిటీ గ్రాడియోమెట్రీ, గ్రావిటీ మాగ్నెటిక్ సర్వే ఎక్స్ క్లూజివ్ ఎకనామిక్ జోన్ సర్వే, మిషన్ అన్వేషనేట్ ఉన్నట్లుగా మంత్రి సురేష్ గోపి తెలియజేసారు. అలాగే ఓపెన్ ఎకరేజ్ లైసెన్సింగ్ పాలసీ, డిస్కవర్డ్ స్మాల్ ఫీల్డ్ పాలసీ కింద ప్రభుత్వం మొత్తం 112 బ్లాకులను మంజూరు చేసిందన్నారు. ఈ బ్లాకులను పొందిన ఆపరేటర్లు గత 5 సంవత్సరాలలో మొత్తం 101 అన్వేషణ బావులను తవ్వారని స్పష్టం చేసారు. 2024లో మిషన్ అన్వేషణను 792కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వం ఆమోదించిందన్నారు.

మిషన్ అన్వేషణ్ కింద ఇప్పటివరకు 7,392.42 లైన్ కిలో మీటర్ల డేటాను సేకరించారని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడానికి సాంకేతిక బదిలీని ప్రోత్సహించడానికి, వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను విస్తరించడానికి, ప్రభుత్వం పలు చర్యలు తీసుకుందని ఎంపి సానా సతీష్ బాబు అడిగిన ప్రశ్నలకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి సురేష్ గోపి వెల్లడించారు.

# ఫేస్ యాప్ రద్దు చేయాలని అంగన్వాడీల ధర్నా



**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద జూలై 21వ తేదీ సోమవారం అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ మినీ వర్కర్స్ గర్భిణీ స్త్రీలు బాలింతలకు పిల్లలకు ఫేస్ యాప్ రద్దు చేయాలని సెంటర్ నిర్వాహణకు ఒక యాప్ మాత్రమే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు పెరవలి ప్రాజెక్టు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో అంగన్వాడిలతో పాటు గర్భిణి స్త్రీలు బాలింతలు తల్లులు పాల్గొన్నారు. అనంతరం సీడీపీఓ ఎన్ ఆశా రోహిణి కి వినతి పత్రాన్ని అందించారు. ఈ ధర్నాలో యూనియన్ గౌరవ అధ్యక్షులు జువ్వల రాంబాబు ప్రాజెక్ట్ నాయకులు కృష్ణ వేణి, లక్ష్మీ కుమారి, మేరీ విక్టోరియా, రాణి, పి పార్వతి, యు ధనలక్ష్మి, కె లక్ష్మి, బంగారమ్మ, కె రామ లక్ష్మీ, పి గిరిజా, పి పద్మ, కె పద్మ, తదితరులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జువ్వల రాంబాబు మాట్లాడుతూ లబ్ధిదారులకు ఆహారం అందించటం కోసం కఠిన నిబంధనలు. సాధ్యం కాని నిబంధనలు విధించటం ఐసీడీఎస్ స్ఫూర్తి దెబ్బతీయటమే అని రాంబాబు విమర్శించారు వెంటనే ఫేస్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# శాకంబరిగా మందపల్లి పార్వతీ దేవి....

**- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బండారు**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండలంలోని మందపల్లి గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మందేశ్వర స్వామి వారి ఆలయంలో పార్వతీ అమ్మవారు సోమవారం శాకంబరి అలంకరణలో దర్శనమిచ్చారు. వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి అమ్మవారికి వచ్చిన ఆషాఢ సారె సమర్పణ కార్యక్రమంలో కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పండ్లు, కూరగాయలు సమర్పించారు.ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేదా ఆశీర్వాదం మరియు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో సురేష్, చింతం కృష్ణ, సిద్ధంశెట్టి సత్యనారాయణ, శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఐసిడిఎస్ లక్ష్యం పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ఆహారం, ఆరోగ్యం, విద్య, అందించాలని పోషణ ట్రాకర్ యాప్, బాల సంజీవని యాప్ తీసకువచ్చి లబ్దిదారులకు ఆహారం ఓటిపి ద్వారా కెవైసి చేసి ఫోటో క్యాప్చర్ చేస్తేనే సరుకులు ఇవ్వాలనే నిబంధన తొలగించాలని, అలాగే గతంలో వలె లబ్దిదారులతో సంతకం పెట్టించుకుని లబ్దిదారులకు సరుకులు ఇవ్వాలని కోరుతూ ఎపి అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పెద్దాపురం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి.మహాలక్ష్మి, రాజేశ్వరి, వాణి, లోవకుమారి, విజయలక్ష్మి, తులసి, టి.ఎల్.పద్మ, ఎస్కె.ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులు సమాజానికి స్ఫూర్తి దాతలు





– బ్రహ్మశ్రీ చాగంటి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించి అగ్రగామిగా నిలచిన పలువురిని భరద్వాజ సేవా సంఘం ప్రత్యేకంగా సత్కరించింది. ఏ విధమైన సదుపాయాలు లేని విద్యార్థినీ విద్యార్థు లు చదువులో ప్రతిభ చూపించడం పట్ల భరద్వాజ సేవా సంఘం నగదు మరియు ప్రశంసా పత్రాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్టూడెంట్స్ ఎథిక్స్ కమిటీ సలహాదారులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా సత్కరించింది. కాకినాడ ఆ కొండ లక్ష్మీస్మారక గోశాల సమావేశ మందిరంలో ఈ విశేష కార్యక్రమం సంఘ అధ్యక్షులు డాక్టర్ ఐ.వి.రావు అధ్యక్షతన జరిగింది.

తొలుత అధ్యక్షులు డాక్టర్ ఐ.వి.రావు స్వాగతోపన్యాసం చేస్తూ ప్రతిభ గలిగిన విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో మరింతగా విద్యలో రాణించగలరని వీరిని స్ఫూర్తిగా తీసుకొని రానున్న తరం కూడా చదువులో మంచి ప్రతిభ కనబరచాలన్న భావంతో లక్ష్యాలను సాధించే ందుకు మా సేవాకార్యక్రమం తోడ్పడుతుందన్నారు. చదువుకోవడానికి ఏ విధమైన సదుపాయాలు లేనప్పటికీ స్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వహిస్తున్న పాఠశాలలో తమ విద్యాభ్యాసం కొనసాగించి పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనపరిచారని, అటువంటి వారిలో ఆరుగురిని ఎంపిక చేసి పదివేల రూపాయలు చొప్పున నగదు మరియు ప్రశంసా పత్రాన్ని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశామని విశ్వేశ్వరరావు చెప్పారు. గురుదేవులైన శ్రీ చాగంటి చేతుల మీదుగా పురస్కారం పొందడం అంటే వారిపూర్వజన్మ సుకృతంగా ఆయన అభివర్ణిస్తూ విద్యలో మరింతగా రాణించాలన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు బ్రహ్మశ్రీ కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించడం అందరి బాధ్యతగా భావించాలని అన్నారు. భరద్వాజ సేవా సంఘం ఎంపిక చేసిన విద్యార్థినీ విద్యార్థులు చదువులో ప్రతిభ కనిపించడం నేటి తరానికి ఆదర్శంగానూ మరియు మార్గదర్శకంగానూ ఉంటుందన్నంలో సందేహం లేదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన ఈ విద్యార్థులు చదువు అనే సంపద ద్వారా ఎదగాలన్న ఆకాంక్ష కు సేవా సంఘం అండగా నిలవడం గొప్ప విషయం అని భవిష్యత్తులో మంచి స్థానానికి వెళ్ళిన మీరందరూ సమాజానికి తమ వంతు సహాయాన్ని తిరిగి చెల్లించుకోవలసిన అవసరం ఉందని శ్రీ చాగంటి అన్నారు. నేటి విద్యా విధానం పిల్లల్లో సంస్కారం తీసుకొచ్చే విధంగా ఉన్నప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫల మవుతున్నారని అన్నారు. విద్యా విధానానికి పేరు పెట్టిన నగరంగా కాకినాడ ఎంతో గుర్తింపు ఉందని అటువంటి నగరంలో ఇటువంటి సంస్థలు చేసే సేవలు మరింతగా ప్రోత్సహించే విధంగా ఉందన్నారు. ప్రభుత్వాలు చేస్తున్న కార్యక్రమాలకు సేవా సంఘాలు చేసే కార్యక్రమాలు తోడైతే ఉత్తమ పౌరులను అందించే సమాజం మనం చూడగలమని చాగంటి అభిప్రాయపడ్డారు. తొలుత శ్రీ చాగంటి కోటేశ్వరరావును భరద్వాజ సేవా సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు డాక్టర్ ఐ వి రావు బృందం ఘనంగా సత్కరించింది.

కార్యదర్శి ముంజులూరు విశ్వేశ్వరరావు విద్యార్థుల పేర్లు ప్రకటించారు. పరివర్తనకు చెందిన చిల్డ్రన్ కేర్ ఇనిస్టిట్యూట్ విద్యార్థి జీవీ సుభాష్, ప్రజా విద్యాలయానికి చెందిన డి.బి.రేఖ, మహర్షి బులుసు సాంబమూర్తి రెసిడెన్షియల్ స్కూల్‌కి చెందిన ఎం.దివ్య, రెడ్ క్రాస్ రెసిడెన్షియల్ బాయ్స్ హై స్కూల్‌కి చెందిన డి.వి.దుర్గా మల్లేశ్వరరావు మరియు ఎం.శ్రావ్య లకు (బ్లైండ్) 10 వేల రూపాయలు నగదు ప్రశంసా పత్రం అందజేశారు. హైదరాబాదుకు చెందిన బ్రాహ్మణ గ్లోబల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గిరిప్రసాద్ శర్మ అందజేసిన కాలేజీ బ్యాగులు మరియు పుస్తకాలను కూడా చాగంటి కోటేశ్వరరావు చేతుల మీదుగా ఈ విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు.కార్యక్రమంలో భరద్వాజ సేవా సంఘం కార్యదర్శి ముంజులూరు విశ్వేశ్వరరావు, కోశాధికారి రంగాభట్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ వాడ్రేవు రవి, వద్దిపర్తి మురళి, కే.వి.ఎస్. సీతారాం, మండలీక వెంకట శాస్త్రి, అయ్యగారి వెంకటేష్, దంటు భాస్కరరావు, భారత్ వికాస్ పరిషత్ ఆదిత్య శర్మ, వల్లూరి కామేశ్వరి బాలాంతరపు ప్రసాద్ తోపాటు శ్రీ చాగంటి సత్సంగ కమిటీ అధ్యక్షులు సూర్య నారాయణ, కార్యదర్శి డి.వి.రాజు, గోశాల ట్రస్ట్ చైర్మన్ డి.రామకృష్ణ, కోశాధికారి విజయ్ కుమార్ మరియు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# కోయ భాష పండిట్ పోస్టులను స్పెషల్ డీఎస్సీలో ప్రకటించాలి





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం బంధపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్ద కోరుమిల్లి ఎంపీపీ పాఠశాలలో సోమవారం విశ్వ కోయ గోండి భాష దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ మొదటి తరం ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధులు పోరాట ఫలితంగా 1947 స్వాతంత్ర్యం వచ్చిన తరువాత 10వ భాగము భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ లో ఆర్టికల్ 244(1) అధికరణ ద్వారా బ్రిటిష్ కాలం నాటి 1874 ప్రాంతమంతా యదావిధిగా షెడ్యూల్ ప్రాంతంగా గుర్తించడం జరిగిందన్నారు. ఈ పోరాట ఫలితంగా 1952 సంవత్సరంలో జాతీయ ముసాయిదాలో ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం మరియు ఆదివాసీల హక్కులు ముఖ్యంగా భూమి, అడవి మొదలైన వాటి పరిరక్షణ కోసం నెహ్రూ 5 పంచశీల సూత్రాలు జాతీయ ముసాయిదాలో పొందుపర్చారన్నారు. కానీ ఆదివాసుల అమాయకత్వం వలన నేటికీ అమలు కాలేదన్నారు. ఆదివాసీల అభివృద్ధి సంక్షేమం రక్షణ కోసం ప్రత్యేక పరిస్థితులలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 244(1) ప్రకారం (టి.ఏ.సి) ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ ఏర్పాటు చేసి అభివృద్ధి సంక్షేమం కోసం తీర్మానం చేసి గవర్నర్ కి రాష్ట్రపతి ఆమోదం కొరకు పంపించవచ్చునన్నారు. ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్‌కి స్వయం పతిపతి అధికారం కల్పించాలని, టి.ఏ.సి ద్వారా తక్షణమే షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టంపై తీర్మానం చేయాలని, ఆదివాసీల మాతృ భాష పరిరక్షణ కోసం ప్రాథమిక దశలో విద్యా బోధన కోసం ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ ద్వారా కోయ భాష, సవర భాష పండిట్ పోస్టులను నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం షెడ్యూల్ ప్రాంతంలో ఏకో ఉపాధ్యాయ పాఠశాలలే ఎక్కువ దర్శనమిస్తున్నాయన్నారు. కాబట్టి 2025 జనరల్ డీఎస్సీలో కేటాయించిన షెడ్యూల్ ప్రాంత టీచర్ పోస్టులు మినహాయించి తక్షణమే ఆదివాసీ పట్టభద్రులు అభ్యర్థులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మడకం వరప్రసాద్ దొర, భారత్ ఆదివాసీ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు చవలం శు భ కృష్ణ దొర,మాజీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు దొర, శారపు బాపన్న దొర, శారపు స్వామి దొర, ప్రధానోపాధ్యాయులు పొడియం పండు దొర, ఉపాధ్యాయుడు కుర్ల ప్రభాకర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిన్నతనం నుంచి మంచి కర్తవ్యం పట్ల బాధ్యత ఉండాలి

**– ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి చైర్మన్ వై.డి.రామారావు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఈ నాటి మహనీ యులంతా ఒకప్పటి విద్యార్థు లేనని అలాగే విద్యార్థులకు చిన్నతనం నుంచి కర్తవ్యం పట్ల బాధ్యత ఉండాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి చైర్మన్ వై.డి.రామా రావు అన్నారు. సోమవారం పెద్దాపురం పట్టణం రామారావు పేటలో గల శ్రీప్రకాష్ సినర్జీ పాఠశాలలో విద్యార్థులకు కర్తవ్య బాధ్యతలు అప్పగించు బాధ్యత (ఇన్వెస్టిట్యూర్ సెర్మని) కళాశాల డైరెక్టర్ సిహెచ్.విజయ్‌ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటి చైర్మన్ వై.డి.రామారావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు కవాతు ప్రదర్శన చాలా బాగుందని, బాధ్యతలు నిర్వహించడానికి ఎంపికైనవారు తమ తోటి విద్యార్థులను కూడా బాధ్యతాయు తంగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షిం చారు. శ్రీప్రకాష్ పాఠశాల డైరెక్టర్ సిహెచ్.విజయ్ ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్.మూర్తి, మహారాణి కళాశాల మాజీ ప్రిన్సిపల్ కె.ప్రభాకరరావులు విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ మీడి యా కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏఐఎఫ్‌టుయు జిల్లా మహాసభ

**– ఏఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కుంచే అంజిబాబు**




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏఐఎఫ్ టియు) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మహాసభ 2025 జులై 22వ తేదీన పిఠాపురం పట్టణంలో శ్రీ సూర్యారాయ విద్యానంద గ్రంథాలయం ప్రాంగణంలోని "పీఠికాపుర కళావేదిక నందు జరుగుతుందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ కుంచే అంజిబాబు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 11 గంటలకు స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి మున్సిపల్ ఆఫీస్, కోటగుమ్మం సెంటర్, ఉప్పాడ బస్టాండ్ మీదగా పాత బస్టాండ్ వద్ద సభాస్థలి వరకు భారీ కార్మిక ప్రదర్శన అనంతరం సభ ప్రారంభించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య బృందం తమ కళారూపాలను ప్రదర్శిసా రని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అరుణోదయ సాంస్కృ తిక సమాఖ్య ఉభయ రాష్ట్రాల చైర్పర్సన్ కామ్రేడ్ విమలక్క, ప్రధాన వక్తలుగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు, ఏఐఎఫ్టీయూ రాష్ట్ర అధ్యక్షులు కరీం భాషా తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. ఈ మహాసభలో... ప్రస్తుతం కార్మికుల హక్కులపై జరుగుతున్న దాడి, కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్ లు అమలు, పనిగంటల పెంపు వంటి కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ గత ఉద్యమాలను సమీక్షించుకుని, భవిష్యత్ కార్యచరణ రూపొందిస్తారని, ఈ సభలో నూతన కమిటీ ఎన్నిక ఉంటుందన్నారు.

## ఆసుపత్రిలో మహిళలకు సామూహిక సీమంతాలు

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 80 మందికి సామూహిక సీమంతాలు అమ్మ భగవాన్ భక్తులు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ భగవాన్ శిక్షకులు విజయలక్ష్మి కాకినాడ, రోలుపల్లి పాపారత్నం రంపచోడవరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీర, పసుపు, కుంకుమ, ఇచ్చి గాజులు తొడిగి సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో బంధువులు, వైద్య సిబ్బంది అందరూ పాల్గొని మహిళలను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరిండెంట్ శేషా రెడ్డి, సిబ్బంది, ఎస్.ఎస్.ఎఫ్. జిల్లా సంయోజక్ గుడ్ల అంక శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.×

# అన్ని గ్రామాల్లో రోడ్లు,మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

-రూ.2.80 కోట్లతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి సుభాష్



**కాజులూరు, మేజర్ న్యూస్ :** దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాల్లో రోడ్లు,మౌలిక సదుపాయాలు కల్పించి మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో రూ.2.80 కోట్ల నాబార్డ్ నిధులతో నిర్మించనున్న బిటి రోడ్డు నిర్మాణానికి సోమవారం మంత్రి సుభాష్ శంకుస్థాపన చేశారు. కాకినాడ కోటిపల్లి రోడ్డు నుంచి శలపాక వెళ్లే రోడ్డుకు ఈ నిధులు వెచ్చించి భూమి పూజ చేయడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ గ్రామీణ రహదారులతో పాటు, గ్రామాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా పేర్కొన్నారు. కూటమి ఏడాది పాలనలో సుమారు రూ. 1200 కోట్లు వెచ్చించి గుంతలు లేని రోడ్లు నిర్మించామన్నారు. అలాగే మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ నిధుల ద్వారా రామచంద్రపురం నియోజవర్గంలో కోట్లాది రూపాయలతో రోడ్లు నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్లన్నీ దీనావస్థకు చేరుకున్నాయని, అభివృద్ధి, సంక్షేమం ఊసే లేదన్నారు. కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను అధిగమించి అభివృద్ధికి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. రామచంద్రపురం నియోజవర్గ చరిత్రలో ముందెన్నడూ లేని విధంగా ఏడాది కాలంలోనే రూ.125 కోట్లు నిధులు తీసుకొచ్చి పలు అభివృద్ధి పనులు చేశామని వివరించారు. భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకొచ్చి ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ ఏ ఎస్ ఎన్ బాబు, మండల ప్రజా పరిషత్ అధికారి జె రాంబాబు, ఏయ్ వెంకటేశ్వరరావు, ఇతర శాఖల అధికారులు, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాడపల్లి వెంకన్న సన్నిధానం నుండి ఆశాడం సారె

– శాకంబరి దేవిగా పార్వతి అమ్మవారు

**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర(శనేశ్వర) స్వామి వారి దేవస్థానంలో ఆషాడ బహుళ ఏకాదశి సందర్భంగా సోమవారం శ్రీ పార్వతి అమ్మవారికి శాకంబరి దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నుండి అమ్మవారికి ఆషాఢ మాస సారెను ఆలయ నిర్వహణాధికారి దారపురెడ్డి సురేష్ బాబు ఆధ్వర్యంలో దేవస్థానం అర్చకులు,వేద పండితులు,సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు,భక్తులు,కోలాటం,మంగళ వాయిద్యాలుతో ప్రధాన రహదారి ముఖద్వారం నుండి దేవస్థానము వరకు ఊరేగింపుగా విచ్చేసి పార్వతి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి సారె సమర్పించారు. ఈ కార్యక్రమం అనంతరం భక్తులందరూ అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు,కాకినాడ



దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ డి.ఎల్.వి. రమేష్ బాబు విచ్చేసారు. వీరికి దేవస్థానం అర్చకులు, వేదపండితులు, మేళ తాళములతో స్వాగతం పలికి,శేష వస్త్రాములు సమర్పించి వేదాశీర్వ చనం చేసియున్నారు. ఈ కార్యక్రమంలో మందపల్లి ఎంపీటీసీ సిద్ధంశెట్టి వీర వెంకట సత్యనారాయణ, చింతం కృష్ణ, సాధు చెంచయ్య, సలాది బాబ్జీ, పాలూరి సత్యానందం, ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# నెల్లిపాకలో గ్రామ సభ

**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక సచివాలయం గ్రామసభ పంచాయతీ కార్యదర్శి పుష్ప అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిరుపేద కుటుంబాల దత్తత లిస్టు తయారు చేయడం జరిగింది. అదేవిధంగా పంచాయతీ పరిధిలో ఉన్న పశు వులను యజమానులే కాపలా కాసే విధంగా తీర్మానం చేయడం జరిగింది. గ్రామపంచాయతీ స్వర్ణాంధ్ర 2047లో భాగంగా పి4 సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దారు సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వారి యొక్క లిస్టులో పేర్లు రాకపోయినా కొత్తగా నమోదు చేసుకోవచ్చు అని,అలాగే ఉన్నవాళ్లు ఎవరైనా ఉంటే ఆ పేర్లు అభ్యంతరాలు ఉంటే తీసివేయొచ్చని గౌరవ ఎమ్మెల్యే చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు వార్డు సభ్యులు పుట్టి రమేష్ బాబు, మాలికల వీరస్వామి, గ్రామ పంచాయతీ సర్పంచ్ కోర్స భద్రమ్మ, ముదిగొండ సునీత, విఆర్వో వెంకటరమణ, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# ముగ్గురికి జెఎన్టీయుకె 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డులు







**కాకినాడ,మేజర్న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు జె.అమరేంద్ర, టి.శ్రీనివాసరావు మరియు ఎస్.శ్రీలక్ష్మి సమర్పించిన సిద్ధాంత వ్యాసాలు జెఎన్టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందాయి. జె.అమరేంద్ర, టి.శ్రీనివాసరావులకు ఈసిఈ విభాగంలోను, ఎస్.శ్రీలక్ష్మికు ఫార్మశీ విభాగంలో పిహెచ్డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డులు లభించాయి. జె.అమరేంద్ర సమర్పించిన సిద్ధాంత వ్యాసం 'ఆప్టిమైజ్డ్ పజ్జీ వేవ్లెట్ న్యూలర్ నెట్వర్క్ విత్ ఆడాప్టివ్ వీనర్ ఫిల్టరింగ్ ఫర్ ఇంప్రూవ్డ్ స్పీచ్ ఎన్హాన్స్మెంట్'కు జెఎన్టియుకె కాకినాడ యూసిఇకె ఈసిఈ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.ఐ.శాంతిప్రభ ఆధ్వర్య పర్యవే క్షణలో సమర్పించగా టి.శ్రీనివాసరావు సమర్పించిన సిద్ధాంత వ్యాసం 'అడ్వాన్స్మెంట్స్ ఇన్ ఎడ్జ్-ప్రిజర్వి ంగ్ ఇమేజ్ డీనాయిసింగ్: డీప్ లెర్నింగ్ అండ్ అడా ప్టివ్ ఫ్రేమ్వర్క్స్'కు జెఎన్టియుకె కాకినాడ యూసిఇకె ఈసిఈ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.కె.సత్యప్రసాద్ మరియు హైదరాబాద్లోని గీతమ్ (డీమ్డ్ యూని వర్శిటీ) ఈఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.కె.మంజు నాథాచారి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించగా ఎస్.శ్రీలక్ష్మి సమర్పించిన సిద్ధాంత వ్యాపం 'డెవలప్మెంట్ ఆఫ్ నోవల్ సింథటిక్ హెటిరోసైక్లిక్స్ యాజ్ పొటెన్షియల్ డ్రగ్ రెసిస్టెన్స్ రివర్సల్ ఏజెంట్స్ అగెయినిస్ట్ ఎండిఆర్టిబి'కు విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఎం.మురళీకృష్ణ కుమార్ మరియు విశాఖపట్నంలోని విజ్ఞాన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా.వై.శ్రీనివాసరావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం

– ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఆత్రేయపురం,మేజర్న్యూస్ :** రాష్ట్రం ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని కూటమి ఏడాది పాలనలో గ్రామాలు అభివృద్ధితో కళకళ్లాడుతున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. వెలిచేరు సొసైటీ అధ్యక్షులుగా నియమితులైన నాగిరెడ్డి సత్యనారాయణ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. సోమవారం మండలంలోని వెలిచేరులో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఏడాది పాలనలోనే పింఛన్ మొత్తాన్ని రూ.4 వేలకు పెంపు, ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, తల్లికి వందనం, మెగా డీఎస్సీ వంటి హామీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేసిందని తెలిపారు. 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా త్వరలో రైతుల ఖాతాలో, పీఎం కిసాన్ పథకం తో పాటు నగదు జమవుతుందని తెలిపారు. ఆగస్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు జరుగుతుందన్నారు. ఈ విధంగా ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ముదునూరి వెంకటరాజు, కూసం పూడి రామకృష్ణంరాజు, కరటూరి నరసింహారావు, ముల్లపూడి భాస్కరరావు, తోటకూర సుబ్బరాజు, కూటమి నాయకులు ఉన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు సివిల్ సర్వీసెస్పై అవగాహన



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) మరియు కాకినాడ గాంధీ భవన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు సివీ సర్వీసెస్ ఉద్యోగాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు కలిగి ఉండాలని అందుకు తగిన పరిశ్రమ చేయాలని అన్నారు. చక్కని ప్రణాళికతో ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని, సివిల్ సర్వీసెస్ లాంటి పోటీ పరీక్షలలో తమ జీవిత చిత్రం మారిపోతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వక్తగా విచ్చేసిన రిటైర్డ్ ఐఏఎస్ డి చక్రపాణి మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్ కి కావలసిన ప్రిపరేషన్ గురించి తెలిపారు. ప్రతిరోజు వార్తాపత్రికలు చదవడం అలవాటు చేసుకోవాలని అన్నారు. ప్రాంత, రాష్ట్ర, దేశ పరిస్థితుల మీద అవగాహన కలిగి ఉండాలని, పుస్తక పఠనం మేధాశక్తిని పెంచుతుందని అన్నారు. విశ్లేషణాత్మక జ్ఞానాన్ని కలిగి ఉండాలని తెలిపారు. భౌగోళిక చారిత్రక ఆర్థిక రాజకీయ వ్యవహారాలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ప్రణాళికతో కూడిన ప్రిపరేషన్ అవసరమని తెలిపారు. తదుపరి విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. తదుపరి ముఖ్య అతిథిని డాక్టర్ నాయుడు సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాంధీభవన్ సెక్రెటరీ వక్కలంక రామకృష్ణ, గాంధీభవన్ సభ్యులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గాంధీభవన్ సభ్యులను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ మూర్తి, అధ్యాపకులు వై సుబ్రహ్మణ్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోయ భాషా - బాల సాహిత్యం ప్రభుత్వమే భావితరాలకు అందించాలి



– ఆదివాసి సంక్షేమ పరిషత్ 3898/90

**చింతూరు, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోఎర్రంపేట గ్రామం నందు ఏపీ ఆర్ స్కూలు, చింతూరు గర్ల్స్ హాస్టల్, కల్లేరు, కుమ్మూరు జెండా ఆవిష్కరించడం జరిగింది. చింతూరు గ్రామంలో మాజీ సర్పంచ్ పిసా కమిటీ సభ్యులు సోడి శ్రీను ఆదివాసి జెండాను ఆవిష్కరించడం జరిగింది. పలు గ్రామాలలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో జూలై 21 కోయ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సోడే మురళి మాట్లాడుతూ కోయ భాషను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఒడిశా, చతిస్ ఘడ్, మధ్యప్రదేశ్ మహారాష్ట్ర ఉత్తర ప్రదేశ్ కర్ణాటక తదితర రాష్ట్రాలలో దాదాపుగా మూడు కోట్ల మంది ఆదివాసులు మాట్లాడుతున్నారని ఆంత్రోపాలజికల్ సర్వే చెబుతుందని అన్నారు. దాదాపుగా లక్ష మంది ఉన్న ఆదిమ తెగలకు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 29(1) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక బాషాలను పరిరక్షించాలని అలాగే ఆర్టికల్ 360(ఎ) ప్రకారం తల్లి మాతృభాషలోనే విద్యను అందించాలని రాజ్యాంగం చెబుతుంది అన్నారు. మూడు కోట్ల మంది మాట్లాడుతున్న కోయభాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో కోయ భాషను జాతీయ భాషాగా గుర్తించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. భాష అనేటువంటిది ఆ తెగలు ఆ సమాజం యొక్క ఉనికి అస్తిత్వం ఆత్మగౌరవం విద్యా ఉద్యోగ, వ్యవసాయ రాజకీయ అభివృద్ధిలకు కీలకమైన అంశాలు అన్నారు.

కోయ బాలసాహిత్యం అభివృద్ధి : కోయ్‌త్తోరు బాట ఆధ్వర్యంలో 2000 సంవత్సరం నుంచి కోయ బాలసాహిత్యాన్ని అభివృద్ధి చేస్తున్నారని ఆ సంఘం యొక్క కృషి అభినందించవలసిన అంశమని, కోయ బాల సాహిత్యం, ప్రకృతిలోనే ప్రతి అంశాన్ని చెట్లు గాలి నీళ్లు పక్షులు కొండలు వారి పూర్వీకుల జ్ఞానము మరియు అనుభవాలను లోతైన సంబంధాన్ని గుర్తు చేస్తున్నాయి అని అన్నారు. పద్యాలు,సామెతలు కథలు చరిత్ర లిపిలేని భాషకు తెలుగు భాషలో అచ్చులు తీసుకొని కనుమరుగవుతున్న భాషలను జీవం పోసే విధంగా కోయ్ త్తోర్ బాట పనిచేస్తుందని ఇటువంటి స్వచ్ఛంద సంస్థలకు ఆర్టికల్ 29 (1)ప్రకారం ప్రభుత్వం వారు సహకారం అందిస్తే మరిన్ని భాషను మరింత అభివృద్ధి చెందించవచ్చును సూచించారు. కోయ భాషను అలాగే ఇతర తెగల భాషలను వారి మాతృభాషలోనే బోధించడంతోపాటు అంగన్వాడి పాఠశాల నుంచి ప్రాథమిక విద్య వరకు బోధించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. కోయ వాలంటీర్లను రెగ్యులరైజ్ చేయడం స్వాగతిస్తున్నాం అలానే వారికిచ్చే గౌరవ వేతనం కార్మిక చట్టం ప్రకారం అయినా 25 వేల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు.

కోయ పూజర్లకు గౌరవ వేతనం రూ.10,000లు చెల్లించాలి :షెడ్యూల్ ప్రాంతాలలోనూ ఆదివాసి గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ నేటికీ ఒక అద్భుతమైనటువంటి అంశం షెడ్యూల్ ప్రాంతాల్లోని గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామ పెద్ద పూజారులు నేటికీ స్వచ్ఛందంగా తమ ప్రజలకు సేవలను అందిస్తున్నారు . రాజ్యాంగంలోని హిందూ మత పెద్దలకు, ముస్లిం మత పెద్దలకు క్రిస్టియన్ మత పెద్దలకు ఏ విధంగా అయితే ప్రభుత్వాలు గౌరవ వేతనం కల్పిస్తున్నాయో అదేవిధంగా షెడ్యూల్ ప్రాంతాలలోనూ గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ఆదివాసి పూజార్లకు గౌరవ వేతనం చెల్లించాలి. 1/70, పీసా చట్టం అమలున్న ప్రాంతంలో ఆదివాసి పూజారులకు గౌరవ వేతనం ఇవ్వకుండా, గుర్తుంచుకున్న హిందూ మత పెద్దలకు ముస్లిం మత పెద్దలకు క్రిస్టియన్ మత పెద్దలకు గౌరవ వేతనాలు ఎలా చెల్లిస్తారు? అని ప్రశ్నించారు.

100% రిజర్వేషన్ స్థానిక ఆదివాసులకు కల్పించాలి?

స్థానిక ఆదివాసులకు 100% రిజర్వేషన్, ఉద్యోగాలు కేటాయించి నట్లయితే వారి యొక్క భాష,సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలు అలవాట్లు, భూమిని కాపాడడంతో పాటు విద్యార్థులు వారి మాతృభాషలోనే విద్యా బోధన చేయడం వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని షెడ్యూల్ ప్రాంతాలలో విద్యాభివృద్ధి మెరుగైన ఫలితాలు సాధిస్తాయి కాబట్టి జీవో నెంబర్ 3ను పునరుద్ధరించి స్థానికులకు ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. గిరిజనేతర్ల అభివృద్ధి కొరకు మా భూములు, మా నీళ్లు కావాలి? మా భాష, సంస్కృతులు సాంప్రదాయాలు మేము త్యాగం చేసి మీ అభివృద్ధికి మేము సమిధి కావాలి కానీ మా మా ఉద్యోగాలు మాకు కావాలంటే మీకు చట్టాలు అడ్డు వస్తాయి ఇదెక్కడి న్యాయం? ఇది ఎక్కడి ధర్మం? అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి కుంజ శ్రీను కోయత్తోర్ బాట నుంచి తెల్లం కృష్ణ మోసం సత్యనారాయణ, కోయవాలంటీర్లు, కవులు రచయితలు పాల్గొన్నారు చింతూరు మండల ప్రధాన కార్యదర్శి మండల సోడి రాఘవయ్య సోడి ప్రసాద్ పాయం భాస్కర్, మినప నాగేశ్వరరావు, సవలం కన్నారావు, కట్టం కిరణ్, రవ్వ దేవా పాల్గొన్నారు

# ఐటీడీఏ గ్రీవెన్స్‌లో సమస్యలపై వినతులు



రంపచోడవరం, మేజర్ న్యూస్ : స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం వివిధ శాఖల అధికారులతో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని రంపచోడవరం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, గిరిజన సంక్షేమశాఖ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సింహాచలం మాట్లాడుతూ ఈవారం వివిధ సమస్యలపై 83 దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. వివిధ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పూర్తిస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను పిఓ ఆదేశించారు. వై.రామవరం మండలం చింతలపూడి పంచాయతీలోని వలస గ్రామంలోని వాటర్ ఫాల్స్ అభివృద్ధి చేసి పర్యాటకులు నుండి వచ్చిన ఆదాయం తమ పంచాయతీ గ్రామాల ప్రజలకు వచ్చిన నిధులు అభివృద్ధి చేయుటకు అనుమతి మంజూరు చేయాలని చింతలపూడి పంచాయతీ సర్పంచ్ పల్లాల సన్యాసమ్మ, పల్లాల మంగిరెడ్డి దరఖాస్తు సమర్పించారు. దేవీ పట్నం మండలం పెద్దూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నుండి మిర్తివాడ అబ్బాయి రెడ్డి ఇంటి దగ్గర వరకు సుమారు 250 మీటర్లకు సిసి రోడ్ ఏర్పాటు చేయాలని పాములేటి త్రిమూర్తులు దరఖాస్తు సమర్పించారు. దేవీ పట్నం మండలం పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులైన డి రావిలంక గ్రామంలోని సుమారు 35 మందికి 18 సంవత్సరాల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని కుంజం వెంకన్న దొర, కుంజం గంగాధర్, మడి లక్ష్మణ్ దొర దరఖాస్తు సమర్పించారు. అడ్డతీగల మండలం గడి చిన్నంపాలెం గ్రామం నుండి ఉప్పలపాడు గ్రామం వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల మెటల్ రోడ్డు ఏర్పాటు చేయాలని కారు బాలమ్మ, నుకోజి పార్వతి దరఖాస్తు సమర్పించారు. నాకు సుమారు 85 సంవత్సరాలు వయసు వచ్చిందని నాకు కుటుంబ ధ్రువ పత్రం మంజూరు చేయాలని అడ్డతీగల మండలం తుంగమడుగులు గ్రామానికి చెందిన తలమాటము నూకరత్నం దరఖాస్తు సమర్పించారు. గిరిజన ఆదివాసి సంఘలు ఈ ప్రాంత గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అక్రమంగా నిర్వహిస్తున్న మైనింగ్ క్వారీలపై తగు చర్యలు తీసుకోవాలని కుంజ శ్రీను, వెదుర్ల లచ్చిరెడ్డి తదితరులు ప్రాజెక్ట్ అధికారికి దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, అడిషనల్ డిఎంహెచ్వో జి శిరీష, డిఎల్పిఓ నరసింహారావు, ఏజెన్సీ డీఈవో వై. మల్లేశ్వరరావు, ఏడిఏలు సిహెచ్.కే.వీ.చౌదరి, కె.సావిత్రి, ఉపాధి హామీ పథకం ఏపీడి బి.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ల ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు, రవికుమార్, వెలుగు ఏపిడి దేగలయ్య, పిఏఓ ఎల్.రాంబాబు, పీహెచ్ఓ దేవదానం, సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారిని యం.సావిత్రి, ఏ ఎం ఓ విజయభాస్కర్, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ శేషారెడ్డి, డాక్టర్ స్పందన, తాసిల్దార్ బాలాజీ, డిప్యూటీ ఎంపీడీవో వై.రాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పి.వెంకటరమణ, మల్లికార్జునరావు, సుబ్బారావు, డిఎంఓ విజ్ఞాన శ్రీ, డిప్యూటీ తాసిల్దారులు శ్రీధర్, త్రిమూర్తులు, సూపర్డెంట్ బి.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రావులపాలెం ఆటో డ్రైవర్ నిజాయితీకి హాట్సాఫ్

- ఆటోలో మర్చిపోయిన బ్యాగును పోలీసులకు అప్పగించిన డ్రైవర్
- సకాలంలో స్పందించి బ్యాగును యువతికి అప్పగించిన రావులపాలెం పోలీసులు



**రావులపాలెం :** సోమవారం ఉబలంక నుంచి రావులపాలెం వెళుతున్న గుడిమెట్ల మధులత రావులపాలెం వస్తుండగా తన బ్యాగును ఆటోలో మర్చిపోయి దిగి వెళ్లిపోగా కట్టుంగ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ముల్ల అహ్మద్ వలి బ్యాగును గుర్తించి పోలీస్ స్టేషన్లో అప్పగించారు. బ్యాగును ఆటోలో మర్చిపోయిన సదరు మహిళ పోలీస్ స్టేషన్ రాగా ఆమెకు బ్యాగును అప్పగించిన రావులపాలెం పోలిసులు.

**వివరాల్లోకి వెళితే...** ఓ మహిళ సాయంత్రం 4 గంటలకు ఆటో ఎక్కింది. తర్వాత అనుకోకుండా తన బ్యాగు ఆటోలో వదిలివేసింది. బ్యాగ్‌లో ఆమె ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, డెబిట్ కార్డ్‌లు వంటి కీలకమైన పత్రాలు ఉన్నాయి. అంతేకాకుండా నగదు పది వేలు కూడా ఉంది. బ్యాగ్ పోయిందని గుర్తించిన తర్వాత ఆమెలో టెన్షన్ మొదలైంది. మరింత సహాయం కోరుతూ రావులపాలెం పోలీసులను ఆశ్రయించారు. సాయంత్రం 4 గంటల సమయంలో అధికారులు ఆటో రిక్షా జాడ కోసం ప్రయత్నించారు. అయితే, ఒక గంట తర్వాత, బ్యాగ్ పోగొట్టుకున్నవారి బ్యాగ్‌తో ముల్ల అహ్మద్ వలి అనే ఆటోడ్రైవర్ తిరిగి వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. బ్యాగ్‌లోని నగదుతో సహా ప్రతి ఒక్క వస్తువు కూడా ఉందని తెలిసి బ్యాగ్ పోగొట్టుకున్న ఆమె ఆనందం వ్యక్తం చేసింది. మనుషుల్లో మానవత్వం ఇంకా ఉందని ఆ ఆటోడ్రైవర్ నిదర్శనం అని ప్రతి ఒక్కరూ మెచ్చుకున్నారు.

## రూ.3.27 కోట్లతో నిర్మాణం చేపట్టిన మంచినీటి ట్యాంకులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారు





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తూ సీసీ రోడ్లు, డ్రైన్లు, తాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనపై దృష్టిపెడుతోందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. దేవరపల్లి, దేవరపల్లి శివారు బాలయోగిపేట, దంగేటివారి పాలెంలలో ఓవర్‌హెడ్ ట్యాంక్‌ల నిర్మాణానికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేసి శిలాఫలకం ఆవిష్కరించారు.జాతీయ జలజీవన్ మిషన్‌లో భాగంగా రూ.64.90 లక్షల అంచనాతో దేవరపల్లి శివారు బాలయోగి పేటలో, రూ.2.02కోట్ల అంచనాతో దేవరపల్లి లేఔట్-1 లోనూ, రూ.63.80 లక్షల విలువతో దంగేటివారిపాలెంలో నిర్మించనున్న వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక కోట్లాది రూపాయలతో గ్రామాల్లో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. అనంతరం గ్రామంలో నూతంగా నిర్మించిన పలు రోడ్లను ఎమ్మెల్యే బండారు ప్రారంభించారు.